# లేవీయ కాండము 20వ అధ్యాయము

## పాపానికి శిక్ష

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – 2 ఇశ్రాయేలీయులలోనేగాని ఇశ్రాయేలు
ప్రజలలో నివసించు పరదేశులలోనేగాని యొకడు ఏమాత్రమును తన సంతానమును మోలెకుకు ఇచ్చినయెడల వానికి మరణశిక్ష
విధింపవలెను మీ దేశప్రజలు రాళ్లతో వాని కొట్టవలెను. 3 ఆ మనుష్యుడు నా పరిశుద్ధస్థలమును అపవిత్రపరచి నా పరిశుద్ధ
నామమును అపవిత్రపరచుటకు తన సంతానమును మోలెకుకు ఇచ్చెను గనుక నేను వానికి విరోధినై ప్రజలలోనుండి వాని కొట్టివేతును.
4 మరియు ఆ మనుష్యుడు తన సంతానమును మోలెకుకు ఇచ్చుచుండగా మీ దేశ ప్రజలు వాని చంపక, 5 చూచి చూడనట్లు తమ
కన్నులు మూసికొనినయెడల నేను వానికిని వాని కుటుంబమునకును విరోధినై వానిని మోలెకుతో వ్యభిచరించుటకు వాని తరిమి
వ్యభిచారము చేయు వారినందరిని ప్రజలలోనుండి కొట్టివేతును. 6 మరియు కర్ణపిశాచిగలవారితోను సోదెగాండ్రతోను వ్యభిచరించుటకు
వారి తట్టు తిరుగువాడెవడో నేను వానికి విరోధినై ప్రజలలో నుండి వాని కొట్టివేతును. 7 కావున మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని
పరిశుద్ధులై యుండుడి నేను మీ దేవుడనైన యెహోవాను. 8 మీరు నా కట్టడలను ఆచరించి వాటిని అనుసరింపవలెను, నేను మిమ్మును
పరిశుద్ధపరచు యెహోవాను. 9 ఎవడు తన తండ్రినైనను తన తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష విధింపవలెను. వాడు తన
తండ్రినో తల్లినో దూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు.

**Leviticus 20 :*Law against sacrificing children to Moloch, Of children that curse their parents.*** 20:1 And the LORD spake unto Moses, saying, 20:2 Again, thou shalt say to the children of Israel, Whosoever *he be* of the children of Israel, or of the strangers that sojourn in Israel, that giveth *any* of his seed unto Molech; he shall surely be put to death: the people of the land shall stone him with stones. 20:3 And I will set my face against that man, and will cut him off from among his people; because he hath given of his seed unto Molech, to defile my sanctuary, and to profane my holy name. 20:4 And if the people of the land do any ways hide their eyes from the man, when he giveth of his seed unto Molech, and kill him not: 20:5 Then I will set my face against that man, and against his family, and will cut him off, and all that go a whoring after him, to commit whoredom with Molech, from among their people. 20:6 And the soul that turneth after such as have familiar spirits, and after wizards, to go a whoring after them, I will even set my face against that soul, and will cut him off from among his people. 20:7 Sanctify yourselves therefore, and be ye holy: for I *am* the LORD your God. 20:8 And ye shall keep my statutes, and do them: I *am* the LORD which sanctify you. 20:9 For every one that curseth his father or his mother shall be surely put to death: he hath cursed his father or his mother; his blood *shall be* upon him.

## వ్యభిచారానికి సంభంధించి

10 పరుని భార్యతో వ్యభిచరించినవానికి, అనగా తన పొరుగు వాని భార్యతో వ్యభిచరించినవానికిని ఆ వ్యభిచారిణికిని
మరణశిక్ష విధింపవలెను. 11 తన తండ్రి భార్యతో శయనించిన వాడు తన తండ్రి మానాచ్ఛాదనమును తీసెను వారిద్దరికిని మరణశిక్ష
విధింపవలెను. 12 వారు వారి వరసలు తప్పిరి వారి ప్రాణాపరాధము వారి మీదనుండును. 13 ఒకడు స్త్రీతో శయనించినట్టు
పురుషునితో శయనించిన యెడల వారిద్దరు హేయక్రియను చేసిరి గనుక వారికి మరణశిక్ష విధింపవలెను తమ శిక్షకు తామే కారకులు.
14 ఒకడు స్త్రీని ఆమె తల్లిని పెండ్లి చేసికొనిన యెడల అది దుష్కామ ప్రవర్తన. దుష్కామ ప్రవర్తన మీ మధ్యనుండకుండ వానిని వారిని
అగ్నితో కాల్చవలెను. 15 జంతుశయనము చేయువానికి మరణశిక్ష విధింపవలెను ఆ జంతువును చంపవలెను. 16 స్త్రీ తన్ను జంతువు
పొందునట్లు దాని సమీపించినయెడల ఆ స్త్రీకిని ఆ జంతువుకును మరణమే విధి ఆమెను దానిని చంపవలెను తమ శిక్షకు తామే
కారకులు. 17 ఒకడు తన సహోదరిని, అనగా తన తండ్రి కుమార్తెనేగాని తన తల్లి కుమార్తెనేగాని చేర్చుకొని ఆమె దిసమొలను వాడును
వాని దిసమొలను ఆమెయు చూచిన యెడల అది దురనురాగము. వారికిని తమ జనులయెదుట మరణశిక్ష విధింపవలెను. వాడు తన
సహోదరిని మానాచ్ఛాదనమును తీసెను తన దోషశిక్షను తాను భరించును. 18 కడగానున్న స్త్రీతో శయనించి ఆమె మానాచ్ఛాదనమును
తీసినవాడు ఆమె రక్తధారాచ్ఛాదనమును తీసెను ఆమె తన రక్తధారాచ్ఛాదనమును తీసివేసెను వారి ప్రజలలోనుండి వారిద్దరిని కొట్టి
వేయవలెను. 19 నీ తల్లి సహోదరి మానాచ్ఛాదనమునేగాని నీ తండ్రి సహోదరి మానాచ్ఛాదనమునేగాని తీయకూడదు తీసినవాడు తన

రక్తసంబంధియొక్క మానాచ్ఛాదనమును తీసెను  వారు తమ  దోషశిక్షను భరించెదరు. 20 పినతల్లితోనేగాని పెత్తల్లితోనే గాని శయనించి
నవాడు తన  తల్లిదండ్రుల  సహోదరుల  మానాచ్ఛాదనమును తీసెను,   వారు తమ పాపశిక్షను భరించెదరు   సంతానహీనులై మరణ
మగుదురు.    21 ఒకడు తన సహోదరుని భార్యను చేర్చుకొనిన యెడల అది హేయము. వాడు తన సహోదరుని మానాచ్ఛాదనమును
తీసెను  వారు సంతానహీనులై యుందురు. 22 కాబట్టి మీరు నివసించునట్లు నేను ఏ దేశమునకు మిమ్మును తీసికొని పోవుచున్నానో
ఆ దేశము మిమ్మును కక్కివేయకుండునట్లు మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని  అనుసరించి నడుచుకొనవలెను.     23 నేను
మీ యెదుటనుండి వెళ్లగొట్టుచున్న జనముల ఆచారములను బట్టి నడచుకొనకూడదు.   వారు అట్టి క్రియలన్నియు  చేసిరి గనుక నేను
వారియందు అసహ్యపడితిని.     24 నేను మీతో చెప్పినమాట యిదే – మీరు వారి భూమిని స్వాస్థ్యముగా పొందుదురు  అది, అనగా
పాలు తేనెలు ప్రవహించు ఆ దేశము, మీకు స్వాస్థ్యముగా ఉండునట్లు దాని మీకిచ్చెదను. జనములలో నుండి మిమ్మును వేరుపరచిన
మీ దేవుడైన యెహోవాను నేనే.     25 కావున మీరు పవిత్ర జంతువులకును అపవిత్ర జంతువులకును  పవిత్ర పక్షులకును అపవిత్ర
పక్షులకును విభజన చేయవలెను. అపవిత్రమైనదని నేను మీకు వేరుచేసిన యే జంతువులవలననేగాని,  యే పక్షివలననేగాని, నేలమీద
ప్రాకు దేనివలననేగాని మిమ్మును మీరు అపవిత్రపరచుకొన కూడదు. 26 మీరు నాకు పరిశుద్ధులైయుండవలెను. యెహోవా అను నేను
పరిశుద్ధుడను.  మీరు నావారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని. 27 పురుషునియందేమి స్త్రీయందేమి కర్ణ
పిశాచియైనను– సోదెయైనను ఉండినయెడలవారికి మరణశిక్ష విధింపవలెను, వారిని రాళ్లతో కొట్టవలెను. తమ శిక్షకు తామే కారకులు.

***Laws repeated, Holiness enjoined.*** 20:10 And the man that committeth adultery with *another* man's wife, *even he*
that committeth adultery with his neighbour's wife, the adulterer and the adulteress shall surely be put to death. 20:11 And the
man that lieth with his father's wife hath uncovered his father's nakedness: both of them shall surely be put to death; their blood
*shall be* upon them. 20:12 And if a man lie with his daughter in law, both of them shall surely be put to death: they have wrought
confusion; their blood *shall be* upon them. 20:13 If a man also lie with mankind, as he lieth with a woman, both of them have
committed an abomination: they shall surely be put to death; their blood *shall be* upon them. 20:14 And if a man take a wife and
her mother, it *is* wickedness: they shall be burnt with fire, both he and they; that there be no wickedness among you. 20:15 And if
a man lie with a beast, he shall surely be put to death: and ye shall slay the beast. 20:16 And if a woman approach unto any beast,
and lie down thereto, thou shalt kill the woman, and the beast: they shall surely be put to death; their blood *shall be* upon them.
20:17 And if a man shall take his sister, his father's daughter, or his mother's daughter, and see her nakedness, and she see his
nakedness; it *is* a wicked thing; and they shall be cut off in the sight of their people: he hath uncovered his sister's nakedness; he
shall bear his iniquity. 20:18 And if a man shall lie with a woman having her sickness, and shall uncover her nakedness; he hath
discovered her fountain, and she hath uncovered the fountain of her blood: and both of them shall be cut off from among their
people. 20:19 And thou shalt not uncover the nakedness of thy mother's sister, nor of thy father's sister: for he uncovereth his
near kin: they shall bear their iniquity. 20:20 And if a man shall lie with his uncle's wife, he hath uncovered his uncle's
nakedness: they shall bear their sin; they shall die childless. 20:21 And if a man shall take his brother's wife, it *is* an unclean
thing: he hath uncovered his brother's nakedness; they shall be childless. 20:22 Ye shall therefore keep all my statutes, and all my
judgments, and do them: that the land, whither I bring you to dwell therein, spue you not out. 20:23 And ye shall not walk in the
manners of the nation, which I cast out before you: for they committed all these things, and therefore I abhorred them. 20:24 But
I have said unto you, Ye shall inherit their land, and I will give it unto you to possess it, a land that floweth with milk and honey:
I *am* the LORD your God, which have separated you from *other* people. 20:25 Ye shall therefore put difference between clean
beasts and unclean, and between unclean fowls and clean: and ye shall not make your souls abominable by beast, or by fowl, or
by any manner of living thing that creepeth on the ground, which I have separated from you as unclean. 20:26 And ye shall be
holy unto me: for I the LORD *am* holy, and have severed you from *other* people, that ye should be mine. 20:27 A man also or
woman that hath a familiar spirit, or that is a wizard, shall surely be put to death: they shall stone them with stones: their blood
*shall be* upon them.